జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 24 | జులై | 2026 ◆ పేజీలు : 5



# యువతను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఎన్‌సీసీ పాత్ర కీలకం

- జిల్లా కలెక్టర్ అంకిత్
- జిల్లాలోని 25 ఎన్‌సీసీ యూనిట్లకు రూ.9 లక్షల విలువైన శిక్షణ సామగ్రి పంపిణీ



**కొత్తగూడెం కలెక్టరేట్, జులై 23,(ప్రజాజ్యోతి)** యువతలో క్రమశిక్షణ, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, సేవా భావం పెంపొందించి వారిని బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ) కీలక పాత్ర పోషిస్తోందని

మిగతా 2 లో...

# కాంట్రాక్టర్లకు కొమ్ముకాస్తున్న కార్పొరేషన్ అధికారులు?



- అధికారులకు తెలియకుండానే ఇన్ని చింత చెట్లు మాయమవుతున్నాయా?

**అశ్వరావుపేట, జూలై 23, ప్రజాజ్యోతి** అటవీ సంపదను కాపాడాల్సిన ఫారెస్ట్ కార్పొరేషన్ అధికారులు కాంట్రాక్టర్లకు కొమ్ముకాస్తున్నారనే ఆరోపణలు రోజురోజుకూ బలపడుతున్నాయి. టెండర్ నిబంధనల ప్రకారం మారుజాతి కలపను మాత్రమే నరకాల్సి ఉండగా ఉండగా, విలువైన చింత చెట్లను నరికి అక్రమంగా తరలిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇంత పెద్ద ఎత్తున చెట్ల నరికివేత జరుగుతున్నా సంబంధిత అధికారులకు తెలియకపోవడం అనుమానాలకు తావిస్తోంది.

స్థానికుల సమాచారం ప్రకారం కొన్ని ప్రాంతాల్లో రాత్రివేళల్లోనే చెట్లను నరికి ట్రాక్టర్లు, లారీల ద్వారా తరలిస్తున్నారని చెబుతున్నారు. ఇది ఒక్కరోజు వ్యవహారం కాదని, చాలాకాలంగా జరుగుతున్నా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

◆ **అధికారుల మౌనం ఎందుకు?**

అటవీ ప్రాంతంలో ఒక్క చెట్టు నరకాలన్నా అనుమతులు అవసరం. అలాంటిది భారీ సంఖ్యలో చింత చెట్లు మాయం అవుతుంటే సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదనే ప్రశ్నలు

మిగతా 2 లో...

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి



5 లో..

# ఉద్యమాలతో ఉధృతం పెంచుతున్న సీపీఐ..!

- విద్యార్థి, యువజన సమస్యలపై వరుస పోరాటాలు..
- కలెక్టరేట్ ముట్టడి నుంచి రాస్తారోకో వరకు ఆందోళనల జోరు..
- ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్‌తో సమన్వయంగా ఉద్యమాల విస్తరణ..
- ప్రజా సమస్యకు రోడ్డు వేదికగా ధర్నాలు..
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పెరుగుతున్న ఒత్తిడి..
- జిల్లాలో మళ్లీ వేగం పుంజుకున్న సీపీఐ ఉద్యమ రాజకీయాలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీపీఐ ఉద్యమాల వేగం రోజురోజుకూ పెరుగుతోంది. ప్రజా సమస్యల నుంచి విద్యార్థుల సమస్యల వరకు, నిరుద్యోగం నుంచి విద్యా విధానాల వరకు ప్రతి అంశంపై సీపీఐతో పాటు దాని అనుబంధ సంఘాలు వరుస ఆందోళనలకు దిగుతున్నాయి. ఇటీవల కాలంలో జిల్లాలో జరిగిన నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు, కలెక్టరేట్ ముట్టడిలతో సీపీఐ మరోసారి ఉద్యమ రాజకీయాలను ముందుకు తీసుకెళ్తున్నట్లు కనిపిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను లక్ష్యంగా చేసుకుని సీపీఐ.. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ సంఘాలు సమన్వయంతో ఉద్యమాలను ఉధృతం చేస్తున్నాయి.

- నూతన ల్యాబ్ టెక్నీషియన్ పట్ల వివక్షత!
- ఐడి ఇవ్వకుండా కాలయాపన?
- లాంగ్ స్టాండింగ్ సిబ్బందే వైద్యశాలలో పెత్తనమా?
- లాంగ్ స్టాండింగ్ సిబ్బందికి బదిలీలు ఉండవా?
- గతంలో పని చేసిన వారికే అనుకూలంగా వ్యవహరిస్తున్నారా?
- పాత ల్యాబ్ టెక్నీషియన్ సమయంలో అనేక ఇబ్బందులు!
- తప్పుడు రిపోర్ట్ లు ఇచ్చారనే ఆరోపణలు
- నూతన ల్యాబ్ టెక్నీషియన్ పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తున్న వైనం!
- ఇదెక్కడి తీరని కార్మికులు సూటి ప్రశ్న
- వెంటనే ఐడి ఇవ్వాలని డిమాండ్
- సియంఓ గారూ జర స్పందించరూ!




2 లో..

స్థానిక సింగరేణి వైద్యశాలలో నూతనంగా విధుల్లో చేరిన ల్యాబ్ టెక్నీషియన్‌కు ఇప్పటివరకు ఐడీ జారీ కాకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. సింగరేణి సంస్థ సీఎంఓ ఆదేశాలు ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు వాటిని అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఆసుపత్రి పరిపాలన తీరుపై ఉద్యోగులు, కార్మికుల్లో అసంతృప్తి వ్యక్తమవుతుంది.

● ఇల్లందు, ప్రజాజ్యోతి

# భక్తి పారవశ్యంలో సులానగర్ ముత్యాలమ్మ బోనాల జాతర

- భక్తుల రద్దీతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణం.. డప్పు వాయిద్యాలు, బోనాల ఊరేగింపుతో పండుగ శోభ



**టేకులపల్లి, జూలై 23 ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలం సులానగర్ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో ఆషాఢ మాసం సందర్భంగా బోనాల జాతర గురువారం

మిగతా 2 లో...

# యువతను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఎన్‌సీసీ పాత్ర కీలకం

(మొదటి పేజీ తరువాయి...)

జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల ద్వారా జిల్లాలోని 25 ఎన్‌సీసీ యూనిట్లకు రూ.9 లక్షల విలువైన శిక్షణ సామగ్రిని అందజేసింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ ఎన్‌సీసీ యూనిట్లకు శిక్షణ సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్‌సీసీ విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సమయపాలన, నాయకత్వ నైపుణ్యాలు, జాతీయ సమైక్యత భావన, సేవా దృక్పథం వంటి విలువలను పెంపొందిస్తుందని అన్నారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, శారీరక దృఢత్వం, సామాజిక బాధ్యత, దేశసేవ పట్ల అంకితభావాన్ని పెంపొందించడంలో ఎన్‌సీసీ శిక్షణ ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఎన్‌సీసీ ద్వారా తీర్చిదిద్దబడిన యువత భవిష్యత్తులో వివిధ రంగాల్లో రాణించడంతో పాటు దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ప్రకృతి వైపరీత్యాలు, అత్యవసర పరిస్థితులు, రక్తదాన శిబిరాలు, పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛత కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎన్‌సీసీ క్యాడెట్లు ఎల్లప్పుడూ ముందుండి సేవలందించడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. జట్టు భావన, క్రమశిక్షణ, సేవా దృక్పథం, నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవడానికి ఎన్‌సీసీ అత్యుత్తమ వేదికగా నిలుస్తోందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు కార్పొరేట్ సంస్థలు తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల ద్వారా సహకరించడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. ఈ శిక్షణ సామగ్రి ఎన్‌సీసీ క్యాడెట్ల శిక్షణా ప్రమాణాలను మరింత మెరుగుపరచడంతో పాటు రాష్ట్ర, జాతీయ స్థాయి శిక్షణా శిబిరాలు, రిపబ్లిక్ డే క్యాంపులు, ఇతర పోటీల్లో వారు మరింత ప్రతిభ కనబర్చేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని 25 ఎన్‌సీసీ యూనిట్లకు 190 డమ్మీ గన్స్, 130 కంపాస్‌లు, 130 సర్వీస్ ప్రొట్రాక్టర్లు, 190 ఎన్‌సీసీ హ్యాండ్‌బుక్స్, 100 పోటీ పరీక్షల పుస్తకాలను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల శాఖ అధికారి పరంధామరెడ్డి, 11 తెలంగాణ బెటాలియన్‌కు చెందిన ఎన్‌సీసీ అధికారులు, జిల్లాలోని 25 ఎన్‌సీసీ యూనిట్ల అసోసియేట్ ఎన్‌సీసీ అధికారులు (ఏఎన్‌ఓలు), 120 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు, 7 డిగ్రీ కళాశాలలు, 18 పాఠశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.

# భక్తి పారవశ్యంలో సులానగర్ ముత్యాలమ్మ బోనాల జాతర



(మొదటి పేజీ తరువాయి...)

అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోగా, "జై ముత్యాలమ్మ" నినాదాలతో సులానగర్ మారుమోగింది. తెల్లవారుజాము నుంచే మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో పసుపు, కుంకుమలతో అలంకరించిన బోనాలను వేపమండలు, పూలతో సింగారించి తలపై మోసుకుంటూ డప్పు వాయిద్యాల నడుమ భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. గ్రామ ప్రధాన వీధుల గుండా సాగిన బోనాల ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, హారతులు నిర్వహించి భక్తులు బోనాలు సమర్పించారు. గ్రామంలో సుఖశాంతులు నెలకొనాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు పంటలు బాగా పండాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. మొక్కుబడులు తీర్చుకున్న భక్తులు కొబ్బరికాయలు కొట్టి నైవేద్యాలు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అన్ని వయస్సుల వారు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళల బోనాల ఊరేగింపు, డప్పు వాయిద్యాలు, సంప్రదాయ నృత్యాలు, భక్తి గీతాలు జాతరకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల జాతర గ్రామ ప్రజల్లో ఐక్యత, భక్తి భావాన్ని మరింత పెంపొందించింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు మాట్లాడుతూ ముత్యాలమ్మ అమ్మవారి కటాక్షంతో గ్రామంలో శాంతి, సుభిక్షం నెలకొని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఏడాది ఇదే భక్తిశ్రద్ధలతో బోనాల జాతర నిర్వహించడం గ్రామ ఆనవాయితీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు, చిన్నారులు, వృద్ధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజల సహకారంతో బోనాల జాతర ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసింది.

- నూతన ల్యాబ్ టెక్నీషియన్ పట్ల వివక్షత!
- ఐడి ఇవ్వకుండా కాలయాపన?
- లాంగ్ స్టాండింగ్ సిబ్బందే వైద్యశాలలో పెత్తనమా?
- లాంగ్ స్టాండింగ్ సిబ్బందికి బదిలీలు ఉండవా?
- గతంలో పని చేసిన వారికే అనుకూలంగా వ్యవహరిస్తున్నారా?
- పాత ల్యాబ్ టెక్నీషియన్ సమయంలో అనేక ఇబ్బందులు!
- తప్పుడు రిపోర్ట్ లు ఇచ్చారనే ఆరోపణలు
- నూతన ల్యాబ్ టెక్నీషియన్ పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తున్న వైనం!
- ఇదెక్కడి తీరని కార్మికులు సూటి ప్రశ్న
- వెంటనే ఐడి ఇవ్వాలని డిమాండ్
- సియంఓ గారూ జర స్పందించరూ!




**స్థానిక సింగరేణి వైద్యశాలలో నూతనంగా విధుల్లో చేరిన ల్యాబ్ టెక్నీషియన్‌కు ఇప్పటివరకు ఐడీ జారీ కాకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. సింగరేణి సంస్థ సీఎంఓ ఆదేశాలు ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు వాటిని అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఆసుపత్రి పరిపాలన తీరుపై ఉద్యోగులు, కార్మికుల్లో అసంతృప్తి వ్యక్తమవుతుంది.**

● ఇల్లందు, ప్రజాజ్యోతి

అంతేకాకుండా గత కొన్ని ఏళ్ళుగా ఇల్లందు సింగరేణి వైద్యశాలలో లాంగ్ స్టాండింగ్ లో ఉంటూ వెదురు నిర్వహిస్తున్న సిబ్బంది పెత్తనం రోజు రోజుకు పెరుగుతుందనే ఆరోపణలు లేకపోలేదు. కావాలనే నూతన ల్యాబ్ టెక్నీషియన్ కు ఐడి ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని, గతంలో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేసిన వారికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నారు.

### ››› నూతన టెక్నీషియన్‌పై వివక్షతేనా..?

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా వైద్యశాలలో నూతన ల్యాబ్ టెక్నీషియన్ గా పని చేస్తున్న వారు నిబంధనలకు అనుగుణంగా ల్యాబ్ పరీక్షలు నిర్వహిస్తూ రోగులకు ఖచ్చితమైన ఫలితాలు అందించేందుకు కృషి చేస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. అయినప్పటికీ ఐడీ ఇవ్వకుండా విధుల నిర్వహణలో ఆటంకాలు కల్పించడం వెనుక కారణాలేమిటని ప్రశ్నిస్తున్నారు. ఇది పరిపాలనా నిర్లక్ష్యమా లేక ఉద్దేశపూర్వక వివక్షా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

### ››› లాంగ్ స్టాండింగ్ సిబ్బందిదే పెత్తనమా..?

ఇల్లందు ఏరియా సింగరేణి ఆసుపత్రిలో ఏళ్ల తరబడి ఒకేచోట కొనసాగుతున్న కొంతమంది సిబ్బందే పరిపాలనను ప్రభావితం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొత్తగా వచ్చిన ఉద్యోగులకు సహకరించకుండా, గతంలో పనిచేసిన వారికే అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. సింగరేణి సంస్థ నిబంధనల ప్రకారం బదిలీలు అమలు కావాల్సి ఉండగా, కొంతమంది మాత్రం సంవత్సరాలుగా అదే స్థానంలో కొనసాగుతుండడం వెనుక కారణాలేమిటని కార్మికులు ప్రశ్నిస్తున్నారు.

### ››› గతంలో ఎదురైన ఇబ్బందులు..

గతంలో పనిచేసిన ల్యాబ్ టెక్నీషియన్ హయాంలో పరీక్షల నివేదికలపై అనేక ఫిర్యాదులు వచ్చాయని, తప్పుడు రిపోర్టులు ఇచ్చారనే ఆరోపణలు కూడా వినిపించాయని ఉద్యోగులు గుర్తు చేస్తున్నారు. అలాంటి ఆరోపణలు ఉన్నప్పటికీ అప్పటి సిబ్బందికే ప్రాధాన్యం ఇస్తూ, ప్రస్తుతం విధుల్లో ఉన్న ల్యాబ్ టెక్నీషియన్‌కు సహకరించకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుందని అంటున్నారు. ఇలా వ్యవహరించడం ఏమిటని పలువురు సూటిగా ప్రశ్నిస్తున్నారు.

### ››› పకడ్బందీగా పరీక్షలు... అయినా గుర్తింపు లేదు

నూతన ల్యాబ్ టెక్నీషియన్ అన్ని పరీక్షలను నిబంధనల ప్రకారం నిర్వహిస్తూ రోగుల విశ్వాసాన్ని పొందుతున్నారని ఆసుపత్రికి వచ్చే పలువురు కార్మికులు, కార్మిక కుటుంబ సభ్యులు చెబుతున్నారు. అయినప్పటికీ ఐడి ఇవ్వకపోవడం వల్ల పరిపాలనా ప్రక్రియల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని సమాచారం.

### ››› కార్మికుల ప్రశ్న

సీఎంఓ ఆదేశాలు ఉన్నా అమలు ఎందుకు కావడం లేదు..? లాంగ్ స్టాండింగ్ సిబ్బందే ఆసుపత్రిని నడుపుతున్నారా..? కొత్తగా వచ్చిన ఉద్యోగికి ఐడీ ఇవ్వడంలో జాప్యం ఎందుకు..? అంటూ కార్మికులు ప్రశ్నిస్తున్నారు. వివక్షకు తావులేకుండా వెంటనే ఐడీ జారీ చేసి, అందరికీ సమాన న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

### ››› సీఎంఓ గారూ... జర స్పందించరూ..!

ఈ వ్యవహారంపై ప్రధాన వైద్యాధికారి వెంటనే స్పందించి, ఐడీ జారీ ఆలస్యానికి గల కారణాలను వెల్లడించాలని, నూతన ల్యాబ్ టెక్నీషియన్‌కు తక్షణమే ఐడి ఇచ్చేలా చొరవ చూపాలని, ఐడి జాప్యానికి కారకులో ఎవరో విచారణ నిర్వహించి వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, పరిపాలనలో పారదర్శకత తీసుకురావాలని ఉద్యోగులు, కార్మికులు కోరుతున్నారు.

## సక్రమంగా మెడికల్ టెస్టుల రిపోర్ట్ లు ఇవ్వాలి

**డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్, సియంఓ, కొత్తగూడెం, సింగరేణి సంస్థ**



సింగరేణి కార్మికులు, కార్మిక కుటుంబాలకు సక్రమంగా మెడికల్ టెస్టుల రిపోర్టులు ఇవ్వాలి. టెస్టుల రిపోర్టులలో తప్పులు రాకుండా జాగ్రత్త వహించాలి. కార్మికులు, కార్మిక కుటుంబాలకు మరింత నమ్మకమైన వైద్య సేవలు అందించాలి. సింగరేణి సంస్థ పరిధిలోని వైద్యశాలల్లో లాంగ్ స్టాండింగ్ సిబ్బంది బదిలీ విషయమై సింగరేణి డైరెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుంది. వారి సూచనలు మేరకు నిర్ణయం తీసుకుంటాం.

# కాంట్రాక్టర్లకు కొమ్ము కాస్తున్న కార్పొరేషన్ అధికారులు?

(మొదటి పేజీ తరువాయి...)

ఉత్పన్నమవుతున్నాయి. క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు ఎవరి పర్యవేక్షణలో ఈ అక్రమాలు జరుగుతున్నాయనే దానిపై విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు.





### ♦ కాంట్రాక్టర్లతో కుమ్మక్కు?

కాంట్రాక్టర్లకు అధికారులు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మారుజాతి కలప లోడింగ్ పేరుతో విలువైన కలపను తరలిస్తున్నా ఎక్కడా తనిఖీలు లేకపోవడం అనుమానాలకు బలం చేకూరుస్తోంది.

### ♦ స్వతంత్ర విచారణకు డిమాండ్

ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి స్వతంత్ర విచారణ చేపట్టాలని, అక్రమాలకు పాల్పడిన కాంట్రాక్టర్లు, సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, పర్యావరణ ప్రేమికులు డిమాం డ్ చేస్తున్నారు. నిజాలు బయటపడే వరకు ఈ వ్యవహారం ప్రజల్లో చర్చనీయాంశంగానే కొనసాగే అవకాశం ఉంది.

# ప్రశ్నాపత్రాల లీకేజీలపై కాంగ్రెస్ నిరసన

- విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు
- కేంద్రం సమాధానం చెప్పాలి : కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పర్స వెంకట్





**అన్నపురెడ్డిపల్లి, జూలై 23 (ప్రజా జ్యోతి):** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో చోటుచేసుకున్న ప్రశ్నాపత్రాల లీకేజీలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సూచనల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పర్స వెంకట్ మాట్లాడుతూ, వరుసగా జరుగుతున్న ప్రశ్నాపత్రాల లీకేజీలు లక్షలాది మంది విద్యార్థులు, నిరుద్యోగ యువత భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయని అన్నారు.పరీక్షల నిర్వహణలో పారదర్శకతను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని, లీకేజీలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లకు మద్దతుగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై చర్యలు తీసుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. విద్యార్థుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి విశ్వసనీయమైన పరీక్షా వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు.అనంతరం మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరసన చేపట్టారు. విద్యార్థుల భవిష్యత్తును పరిరక్షించే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని పర్స వెంకట్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు వేముల రమణ, దేవాలయ వైస్ చైర్మన్ గుజ్జ పూర్ణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఇనపనూరి జమలయ్య, మండల నాయకులు చింతం నరసింహారావు, దుబ్బాకుల రాము, మరకాల లక్ష్మారెడ్డి, మడివి నాగేంద్రబాబు, పరంకుశ రాజా, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## ఈఎంఆర్ఎస్, కేజీబీవీలో ఆరోగ్య పరీక్షలు





**చర్ల, జూలై 23(ప్రజాజ్యోతి):** చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హారిక ఆధ్వర్యంలో గురువారం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల (ఈఎంఆర్ఎస్), కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ), ఎస్టీ బాలుర వసతి గృహాలను సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా మొత్తం 58 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేసి స్వల్ప అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి తగిన వైద్య సేవలు అందించడంతో పాటు అవసరమైన మందులను పంపిణీ చేశారు.అనంతరం పాఠశాలలు, వసతి గృహాల్లోని వంటగదులు, నిల్వ గదులు, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించిన వైద్య బృందం పరిశుభ్రత పాటించడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించింది.ఈ సందర్భంగా డాక్టర్ హారిక మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున పాఠశాలలు, వసతి గృహాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రామ్‌ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్స్ నరసింహారావు, ధర్మారావు, మిడిల్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ గీత, తులసి, పాఠశాల ఉపాధ్యాయులు, హాస్టల్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## తాళం పగులగొట్టి.. ఇంట్లో చోరీ




**బూర్గంపహాడ్,జూలై23 (ప్రజాజ్యోతి):** మండలంలోని ముసలమడుగు గ్రామంలో ఓ ఇంట్లో చోరీ జరగడంతో స్థానికంగా కలకలం రేగింది. గ్రామానికి చెందిన నూకల కరుణాకర్‌రెడ్డి బుధవారం రాత్రి ఇంటికి తాళం వేసి సమీపంలోని హోటల్‌కు వెళ్లగా, గుర్తుతెలియని దుండగులు తాళం పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. గురువారం ఉదయం తిరిగి వచ్చి చూడగా ఇంట్లోని 15 గ్రాముల బంగారం, 250 గ్రాముల వెండి, వెండి కంచం, టీవీ, హోమ్ థియేటర్, రూ.30 వేల నగదు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.సమాచారం అందుకున్న బూర్గంపహాడ్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్‌టీమ్‌ను రప్పించి వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.దొంగలను గుర్తించేందుకు అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్రేమ పేరుతో మాయమాటలు.. మైనర్ విద్యార్థిని అపహరణ

- యువకుడిపై పోక్సో కేసు నమోదు

**బూర్గంపహాడ్,జూలై23 (ప్రజా జ్యోతి):** మైనర్ విద్యార్థినిని ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి అపహరించిన ఘటనలో అశ్వాపురం మండలం కల్యాణపురం గ్రామానికి చెందిన ఈశ్వర్ అనే యువకుడిపై బూర్గంపహాడ్ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.ఎస్ఐ మేడా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. దుమ్ముగూడెం మండలానికి చెందిన మైనర్ బాలిక బూర్గంపాడు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఈశ్వర్ ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి బాలికను తీసుకెళ్లినట్లు ఆమె తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదు మేరకు యువకుడిపై పోక్సో చట్టంతో పాటు సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. బాలికను గుర్తించి ఆమె సంక్షేమాన్ని నిర్ధారించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కాగా మైనర్ బాలికను యువకుడు వివాహం చేసుకున్నట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ అంశంపై కూడా పోలీసులు విచారణ చేపట్టి, వాస్తవాలను నిర్ధారించే పనిలో ఉన్నట్లు తెలిపారు.

## చర్లలో జడ్పీ సీఈఓ నాగలక్ష్మి పర్యటన



**చర్ల, జూలై 23 (ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ సీఈఓ నాగలక్ష్మి గురువారం చర్ల మండలంలోని దేవరపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మామిడిగూడెం గ్రామాన్ని సందర్శించారు.గ్రామంలో మొక్కలు నాటి హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం ఆర్. కొత్తగూడెం గ్రామపంచాయతీలో చేపట్టిన డ్రెయిన్, సోక్‌పిట్ నిర్మాణ పనులతో పాటు ప్లాంటేషన్ కార్యక్రమాలను పరిశీలించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో దేవరపల్లి గ్రామ సర్పంచ్, ఎంపీడీవో ఈదయ్య, ఎంపీఓ మూర్తి, పీఆర్ ఏఈ వాసుదేవ్, ఏపీవో సాంబశివరావు, ఏపీఎం లక్ష్మీదుర్గతో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

ఆదివాసీ హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

## తుడుం దెబ్బ, ఈడబ్ల్యూఎస్‌సీఏ, ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎంపిక



**టేకులపల్లి,జూలై 23,ప్రజాజ్యోతి:** ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ), ఈడబ్ల్యూఎస్‌సీఏ, ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన జిల్లా కమిటీ అధ్యక్షుడిగా దుగ్గారపు వీరభద్రం, ఉపాధ్యక్షులుగా చింత వెంకటేశ్వర్లు, ఈసం కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా వజ్జ ఎర్రయ్య, కార్యదర్శులుగా సూర్నబాక రామారావు, మోకాళ్ల కన్నయ్య, జోగ గోవర్ధన్, సుతారి వెంకన్న, సహాయ కార్యదర్శిగా ఇమ్మడి నాగేశ్వరరావు, కోశాధికారిగా పుణ్యం వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శులుగా కుంజా కుమార్, ఈసం లక్ష్మయ్య, కల్తి మల్లయ్య, ఈసం సాంబయ్య, వరస పుల్లయ్య, పడిగ నారాయణ, పెనక మంగయ్య, కంగల కాంతారావు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంపిడి వెంకటేశ్వర్లు, పూనెం బాలకృష్ణ, వట్టం కన్నయ్య, రాష్ట్ర కార్యదర్శి వరస శ్రీనివాస్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి తంగెళ్ల వీరభద్రం పాల్గొని నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఆదివాసీల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం సమిష్టిగా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

## ఆర్.కొత్తగూడెంలో డ్రెయిన్ నిర్మాణానికి శ్రీకారం

**చర్ల, జూలై 23(ప్రజాజ్యోతి):** చర్ల మండలంలోని ఆర్.కొత్తగూడెం గ్రామపంచాయతీలో గ్రామ పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చే లక్ష్యంతో చేపట్టనున్న డ్రెయిన్, సోక్ పిట్ నిర్మాణ పనులకు గురువారం జిల్లా పరిషత్ సీఈఓ బి. నాగలక్ష్మి శంకుస్థాపన చేశారు. గ్రామంలో ఎన్నో ఏళ్లుగా నెలకొన్న మురుగునీటి సమస్యకు ఈ పనులు శాశ్వత పరిష్కారంగా నిలుస్తాయని అధికారులు తెలిపారు.అనంతరం దానవాయిపేట ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో జిల్లా పరిషత్ సీఈఓ బి. నాగలక్ష్మి, ఆర్.కొత్తగూడెం సర్పంచ్ తుర్రం రవికుమార్ తో కలిసి మొక్కలు నాటి హరితహారం కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే భూగర్భ జలాల పరిరక్షణకు దోహదపడే ఇంకుడు గుంతల ఏర్పాటును ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం పెంపు, వర్షపు నీటి సంరక్షణకు స్థానిక సంస్థలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీఈఓ సూచించారు. చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే. ఈదయ్య, ఎంపీఓ మూర్తి, సర్పంచ్ తుర్రం రవికుమార్, ఉపసర్పంచ్, కాపుల కృష్ణార్జునరావు, దానవాయిపేట వార్డు సభ్యురాలు కనితి రజిని, పంచాయతీ కార్యదర్శి శోభారాణి, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయంతో ఖర్చు తగ్గించుకోండి..

- ఎల్‌నినో ప్రభావానికి అనుగుణంగా పంటలు సాగు చేయండి
- టేకులపల్లిలో రైతులకు వ్యవసాయ శాఖ అవగాహన కార్యక్రమం





**టేకులపల్లి, జూలై23, (ప్రజాజ్యోతి):** మండలంలోని చింతోనిచలక గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయం, ఎల్‌నినో ప్రభావంపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేస్తున్న పంటల్లో కనీసం అర ఎకరం లేదా ఒక మడి విస్తీర్ణంలోనైనా రసాయన ఎరువులు, పురుగుమందులు ఉపయోగించకుండా పశువుల పేడ, సేంద్రియ ఎరువులు, వేప, సీతాఫలం, వావిలాకు, వెంపలి ఆకుల కషాయాలతో ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని అధికారులు సూచించారు.ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో వర్షాధారిత పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని, తక్కువ వర్షపాతం పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు. పత్తి పంటలో రసం పీల్చే పురుగుల నివారణకు ఇమిడాక్లోప్రిడ్ మందును ఒక భాగం, నాలుగు భాగాల నీటితో కలిపి మొక్క మొదలులో బొట్టు రూపంలో వేయడం ద్వారా ఖర్చు తగ్గించుకోవచ్చని వివరించారు.అదేవిధంగా తక్కువ నీటితో సాగవడంతో పాటు వాతావరణ మార్పులను తట్టుకునే సామర్థ్యం ఉన్న పామ్ ఆయిల్ పంట రైతులకు లాభదాయక మని,దీని సాగుపై దృష్టి సారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏడీఏ లాల్ చాంద్, ఆత్మా చైర్మన్ మంగీలాల్, మండల వ్యవసాయ అధికారి అన్నపూర్ణ, ఏఈఓ రెహానా, రైతులు పాల్గొన్నారు.

వాహన నిబంధనలు తప్పనిసరి.. తనిఖీలు మరింత కట్టుదిట్టం

## ఎర్రగుంట జాతీయ రహదారిపై విస్తృత తనిఖీలు

- పత్రాలు లేని వాహనాలకు చలానాలు

**అన్నపురెడ్డిపల్లి, జూలై 23 (ప్రజా జ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు అన్నపురెడ్డిపల్లి పోలీసులు ఎర్రగుంట జాతీయ రహదారిపై ముమ్మర వాహన తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో నెంబర్ ప్లేట్ లేకుండా సంచరిస్తున్న వాహనాలు, అవసరమైన పత్రాలు లేని వాహనాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి మోటారు వాహనాల చట్టం ప్రకారం చలానాలు విధించారు.వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ ధ్రువీకరణ పత్రం (ఆర్సీ), బీమా, కాలుష్య నియంత్రణ ధ్రువీకరణ పత్రం (పీయూసీ) వంటి అవసరమైన పత్రాలను తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని పోలీసులు సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని, వేగ పరిమితులను అతిక్రమించకుండా, బాధ్యతాయుతంగా వాహనాలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.అన్నపురెడ్డిపల్లి ఎస్సై విజయసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొని వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఇలాంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు.




# కాంట్రాక్టర్లకు కొమ్ముకాస్తున్న కార్పొరేషన్ అధికారులు?

- అధికారులకు తెలియకుండానే ఇన్ని చింత చెట్లు మాయమవుతున్నాయా?





**అశ్వరావుపేట, జూలై 23 (ప్రజా జ్యోతి):** అటవీ సంపదను కాపాడాల్సిన ఫారెస్ట్ కార్పొరేషన్ అధికారులు కాంట్రాక్టర్లకు కొమ్ముకాస్తున్నారనే ఆరోపణలు రోజురోజుకూ బలపడుతున్నాయి. టెండర్ నిబంధనల ప్రకారం మారు జాతి కలపను మాత్రమే నరకాల్సి ఉండగా ఉండగా, విలువైన చింత చెట్లను నరికి అక్రమంగా తరలిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇంత పెద్ద ఎత్తున చెట్ల నరికివేత జరుగుతున్నా సంబంధిత అధికారులకు తెలియకపోవడం అనుమానాలకు తావిస్తోంది. స్థానికుల సమాచారం ప్రకారం కొన్ని ప్రాంతాల్లో రాత్రివేళల్లోనే చెట్లను నరికి ట్రాక్టర్లు, లారీల ద్వారా తరలిస్తున్నారని చెబుతున్నారు. ఇది ఒక్కరోజు వ్యవహారం కాదని, చాలాకాలంగా జరుగుతున్నా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

### ››› అధికారుల మౌనం ఎందుకు?

అటవీ ప్రాంతంలో ఒక్క చెట్టు నరకాలన్నా అనుమతులు అవసరం. అలాంటిది భారీ సంఖ్యలో చింత చెట్లు మాయం అవుతుంటే సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు ఎవరి పర్యవేక్షణలో ఈ అక్రమాలు జరుగుతున్నాయనే దానిపై విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు.

### ››› కాంట్రాక్టర్లతో కుమ్మక్కు?

కాంట్రాక్టర్లకు అధికారులు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మారుజాతి కలప లోడింగ్ పేరుతో విలువైన కలపను తరలిస్తున్నా ఎక్కడా తనిఖీలు లేకపోవడం అనుమానాలకు బలం చేకూరుస్తోంది.

### ››› స్వతంత్ర విచారణకు డిమాండ్

ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి స్వతంత్ర విచారణ చేపట్టాలని, అక్రమాలకు పాల్పడిన కాంట్రాక్టర్లు, సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, పర్యావరణ ప్రేమికులు డిమాండ్ చేస్తున్నారు. నిజాలు బయటపడే వరకు ఈ వ్యవహారం ప్రజల్లో చర్చనీయాంశంగానే కొనసాగే అవకాశం ఉంది.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి



**టేకులపల్లి, జూలై 23, (ప్రజాజ్యోతి):** మండలంలోని బర్లగూడెం పంచాయతీ జంగాలపల్లి గ్రామానికి చెందిన గంధసిరి రణదీప్ (18) విషాదకరంగా మృతి చెందాడు. పదో తరగతి వరకు చదివిన రణదీప్ ఇంట్లో ఖాళీగా ఉండటంతో ఏదైనా పనికి వెళ్లాలని తండ్రి రమేష్ మందలించగా మనస్తాపానికి గురై జూలై 21న గుర్తు తెలియని పురుగుమందు తాగినట్లు సమాచారం. వెంటనే ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం 1 గంటకు మృతి చెందాడు. మృతుడి తండ్రి గంధసిరి రమేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై బోదు ఎస్ఐ రాజమౌళి దర్యాప్తు చేస్తున్నారు.

## రవికుమార్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన న్యాయవాదులు



**ఇల్లందు, జులై 23 (ప్రజా జ్యోతి)** ఇల్లందు న్యాయవాది, ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్య రవికుమార్ నాయక్ ఇటీవల మృతి చెందడంతో గురువారం వారి స్వగృహానికి కొత్తగూడెం బార్ అసోసియేషన్ కి చెందిన న్యాయవాదులు, ఎల్ హెచ్పిఎస్ నాయకులు వెళ్లి పరామర్శించి, రవికుమార్ మృతికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అతి చిన్న వయసులో న్యాయవాద వృత్తిలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రెండు పర్యాయాలు ఎన్నిక కావడం గొప్ప విషయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు లావుడియా రవి కుమార్ నాయక్, బానోత్ దేవదాస్, ఎల్ హెచ్పిఎస్ రమేష్‌నాయక్, బోడ వినయ్ కుమార్, బోడ మంగీలాల్, మలోతు ప్రసాద్, ధరావత్ రాధాకృష్ణ, నవీన్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కరకవాగులో భూ రీ-సర్వే పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 23, (ప్రజా జ్యోతి)** పాల్వంచ మండలం కరకవాగు గ్రామంలోని సర్వే నెం.727లో కొనసాగుతున్న భూ రీ-సర్వే పనులను గురువారం జిల్లా కలెక్టర్ అంకిత్ పరిశీలించారు. ఈ సందర్భంగా భూ రీ-సర్వే పనుల పురోగతి, చేపడుతున్న విధానం, భూముల హద్దుల నిర్ధారణ ప్రక్రియపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు కలెక్టర్‌కు వివరాలు అందిస్తూ ప్రస్తుతం ప్రతిరోజూ 42 నుండి 50 ఎకరాల వరకు భూములకు రీ-సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 580 ఎకరాల భూములకు రీ-సర్వే పూర్తి చేసినట్లు వివరించారు, అదేవిధంగా సుమారు 705 ఎకరాల భూములకు రీ-సర్వే చేపట్టాల్సి ఉందని వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ భూ రీ-సర్వే కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే ప్రక్రియలో ఖచ్చితత్వం, పారదర్శకత, నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి భూమి హద్దును సంబంధిత రైతుల సమక్షంలోనే గుర్తించి, ఎలాంటి వివాదాలకు తావులేకుండా సర్వే నిర్వహించాలని తెలిపారు.అనంతరం అక్కడ ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడారు. భూ రీ-సర్వే కార్యక్రమం రైతుల ప్రయోజనాల కోసమే ప్రభుత్వం చేపట్టిందని పేర్కొంటూ, అధికారులు నిర్వహించే సర్వేకు రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. తమ భూములకు సంబంధించిన పట్టాదారు పాస్‌బుక్‌లు, రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇతర సంబంధిత ఆధారాలను అధికారులకు అందించాలని సూచించారు. భూముల హద్దులను నిర్ధారించే సమయంలో రైతులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి అవసరమైన సమాచారం అందించాలని తెలిపారు.భూ రీ-సర్వే పూర్తయితే భూముల హద్దులపై స్పష్టత ఏర్పడి, భూ వివాదాలు తగ్గడంతో పాటు భూ రికార్డులు మరింత పారదర్శకంగా మారుతాయని జిల్లా కలెక్టర్ అన్నారు . ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకొని అధికారులకు సహకరించాలని కోరారు, ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట పాల్వంచ తాసిల్దార్ ధారా ప్రసాద్, సర్వేయర్లు, రైతులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి



- విద్యార్థి, యువజన సమస్యలపై వరుస పోరాటాలు..
- కలెక్టరేట్ ముట్టడి నుంచి రాస్తారోకో వరకు ఆందోళనల జోరు..
- ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్‌తో సమన్వయంగా ఉద్యమాల విస్తరణ..
- ప్రజా సమస్యకు రోడ్డు వేదికగా ధర్నాలు..
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పెరుగుతున్న ఒత్తిడి..
- జిల్లాలో మళ్లీ వేగం పుంజుకున్న సీపీఐ ఉద్యమ రాజకీయాలు

# ఉద్యమాలతో ఉధృతం పెంచుతున్న సీపీఐ..!

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీపీఐ ఉద్యమాల వేగం రోజురోజుకూ పెరుగుతోంది. ప్రజా సమస్యల నుంచి విద్యార్థుల సమస్యల వరకు, నిరుద్యోగం నుంచి విద్యా విధానాల వరకు ప్రతి అంశంపై సీపీఐతో పాటు దాని అనుబంధ సంఘాలు వరుస ఆందోళనలకు దిగుతున్నాయి. ఇటీవల కాలంలో జిల్లాలో జరిగిన నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు, కలెక్టరేట్ ముట్టడిలతో సీపీఐ మరోసారి ఉద్యమ రాజకీయాలను ముందుకు తీసుకెళ్తున్నట్లు కనిపిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను లక్ష్యంగా చేసుకుని సీపీఐ.. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ సంఘాలు సమన్వయంతో ఉద్యమాలను ఉధృతం చేస్తున్నాయి.**

## జిల్లాలో వరుస ఉద్యమాలతో సీపీఐ దూకుడు..

గత కొన్ని నెలలుగా జిల్లాలో ప్రజా సమస్యలపై సీపీఐ ఉద్యమాలను మరింత ఉధృతం చేసింది. విద్యార్థి సమస్యలతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి, ప్రభుత్వ విద్య బలోపేతం, ధరల పెరుగుదల, పేదల సమస్యలు, కార్మికుల హక్కులు, రైతుల ఇబ్బందులు, గిరిజనుల సమస్యలు, ప్రజా పంపిణీ వ్యవస్థలో లోపాలు, ప్రభుత్వ సేవలపై ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులపై వివిధ రూపాల్లో నిరసనలు నిర్వహిస్తోంది. సమస్యలను కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా, రహదారులపైకి వచ్చి ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ఉద్యమాలను నిర్వహించడం ద్వారా ప్రభుత్వాల దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేస్తోంది. ప్రతి ఉద్యమంలో సంబంధిత శాఖల అధికారులకు వినతిపత్రాలు అందజేస్తూ సమస్యల పరిష్కారం కోరుతోంది. అనుబంధ సంఘాలతో సమన్వయం సీపీఐ అనుబంధ సంఘాలైన ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ప్రస్తుతం జిల్లాలో ఉద్యమాలకు ప్రధాన వేదికలుగా మారాయి. విద్యార్థి సమస్యలపై ఏఐఎస్ఎఫ్, యువజన సమస్యలపై ఏఐవైఎఫ్ ముందుండగా, ప్రతి కార్యక్రమానికి సీపీఐ నాయకత్వం ప్రత్యక్షంగా మద్దతు ఇస్తోంది. దీంతో ఉద్యమాలు ఒకే అంశానికి పరిమితం కాకుండా ప్రజా సమస్యలన్నింటినీ కలుపుకుంటూ ముందుకు సాగుతున్నాయి.

### ♦ కలెక్టరేట్ ముట్టడితో విద్యార్థుల ఆగ్రహం..

విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కలెక్టరేట్ ముట్టడి జిల్లాలో ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసింది. భారీ సంఖ్యలో విద్యార్థులు కలెక్టరేట్ వద్దకు చేరుకుని ధర్నా నిర్వహించారు. కొంత మంది విద్యార్థులు గేట్లను తోసుకుంటూ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పలువురు విద్యార్థులు గేట్లు ఎక్కి నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ మాట్లాడుతూ, విద్యార్థులతో పెట్టుకుంటే ప్రభుత్వ పతనం తప్పదని హెచ్చరించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల కాక వేలాది మంది విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారని అన్నారు. రాష్ట్రానికి వెంటనే పూర్తి స్థాయి విద్యా శాఖ మంత్రిని నియమించాలని, ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. విద్యాహక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసి ప్రైవేట్ విద్యాసంస్థల్లో 25 శాతం ఉచిత సీట్లు కల్పించాలని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు.

### ♦ ఢిల్లీ ఘటనపై రాస్తారోకో..

గత కొన్ని రోజులుగా న్యూఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థులపై జరిగిన లాఠీ చార్జ్, అరెస్టులకు నిరసనగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రామవరంలో రాస్తారోకో నిర్వహించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా డిమాండ్ చేశారు. విద్యార్థులపై లాఠీచార్జ్ అమానుషమని, శాంతియుత నిరసనలను అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే ఎత్తివేసి, అరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లాఠీచార్జ్‌కు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, విద్యార్థి సంఘాలతో చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

### ♦ ప్రభుత్వాలపై పెరుగుతున్న ఒత్తిడి..

విద్యా రంగ సంక్షోభం, ఫీజుల నియంత్రణ, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉద్యోగాల భర్తీ, విద్యార్థుల భద్రత, నిరుద్యోగ సమస్యలు వంటి అంశాలపై వరుసగా ఉద్యమాలు కొనసాగుతుండటంతో అటు కేంద్ర, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెరుగుతోంది. విద్యార్థి, యువజన, ప్రజా సమస్యలను ప్రధాన అజెండాగా తీసుకుని సీపీఐ ఉద్యమాలను విస్తరిస్తుండటంతో జిల్లాలో రాజకీయంగా కూడా చర్చనీయాంశంగా మారుతోంది. ఇక ప్రజా సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఉద్యమాలు ఆగబోవని సీపీఐ నాయకత్వం కూడా స్పష్టం చేస్తోంది. అవసరమైతే జిల్లా కేంద్రంతో పాటు మండల స్థాయిలో కూడా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిస్తోంది. ఇటీవల జిల్లాలో జరిగిన కలెక్టరేట్ ముట్టడి, రాస్తారోకో, నిరసన కార్యక్రమాలు సీపీఐ ఉద్యమాలకు కొత్త ఊపు తీసుకువచ్చినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. రానున్న రోజుల్లో కూడా ప్రజా సమస్యలపై మరిన్ని ఉద్యమాలు చేపట్టేందుకు సీపీఐ కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.






# కొత్త మెడికల్ సూపరింటెండెంట్ల నియామకం

- వైద్య విధాన పరిషత్ లో సీనియారిటీ ప్రాతిపదికన ముగ్గురు రెగ్యులర్ వైద్యులకు బాధ్యతలు






**ఇల్లెందు, జులై 23 (ప్రజాజ్యోతి)** తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) పరిధిలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆసుపత్రులకు కొత్త మెడికల్ సూపరింటెండెంట్లను నియమిస్తూ గురువారం జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆసుపత్రుల పరిపాలనా వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ఈ నియామకాల ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఇటీవల నిర్వహించిన వైద్యుల రీ-డిప్లాయ్‌మెంట్ అనంతరం పాల్వంచ, ఇల్లెందు, బూర్గంపాడు ఆసుపత్రుల్లో విధులు నిర్వహిస్తున్న సీనియర్ రెగ్యులర్ వైద్యులను సీనియారిటీ ప్రాతిపదికన మెడికల్ సూపరింటెండెంట్లుగా నియమించారు. పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరిండెంట్ గా సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ (పీడియాట్రిక్స్) డా. ఎం. ముక్కంటేశ్వరరావు, ఇల్లందు ఏరియా వైద్యశాల సూపరిండెంట్ గా సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ (ఆర్థోపెడిక్స్) డా. కె చంద్రశేఖర్, బూర్గంపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరిండెంట్ గా సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (అనస్థీషియా) డా. జి. ప్రసాద్ లను నియమించారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ (డీసీహెచ్ఎస్) డా. జి రవి బాబు మాట్లాడుతూ అనుభవజ్ఞులైన రెగ్యులర్ వైద్యులకు పరిపాలనా బాధ్యతలు అప్పగించడం ద్వారా ఆసుపత్రుల నిర్వహణ మరింత సమర్థవంతంగా సాగుతుందని, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. నూతనంగా నియమితులైన మెడికల్ సూపరింటెండెంట్లకు అభినందనలు తెలియజేస్తూ, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర ఉద్యోగులు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు.

### ♦ ఇల్లందు ఏరియా వైద్యశాల సూపరిండెంట్ గా చంద్రశేఖర్

ఇల్లందు ఏరియా ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ గా సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ (ఆర్థోపెడిక్స్) డాక్టర్ కె చంద్రశేఖర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. మహబూబాబాద్ వైద్యశాలలో 16 ఏళ్లు విధులు నిర్వహించి ఖమ్మం ప్రధాన ఆసుపత్రికి బదిలీపై వెళ్లారు. ఖమ్మం ప్రధాన ఆసుపత్రిలో 2 ఏళ్ళు విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇల్లందు ఏరియా వైద్యశాలకు రావడం జరిగింది. దీంతో వైద్యశాలలో వైద్యులు డాక్టర్ వరుణ్ కుమార్, డాక్టర్ హర్షవర్ధన్, డాక్టర్ రామ్ నివాస్, డాక్టర్ భగత్ సింగ్, వైద్య సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించి పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ డాక్టర్ కె చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో పూర్తి పూర్తిస్థాయి నాణ్యమైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ప్రైవేటు వైద్యశాలకు వెళ్లి ఆర్థికంగా నష్టపోకుండా ప్రతి ఒక్కరూ ప్రభుత్వ వైద్యశాలలలో చికిత్స పొందాలని కోరారు. ప్రభుత్వ వైద్యశాలపై ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా నిరంతరం కృషి చేస్తానని, తోటి వైద్యులు, సిబ్బంది సహకారంతో ముందుకు వెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు.

# చేయి నొప్పి రోగులకు వైద్యం



**ఇల్లందు, జులై 23 (ప్రజా జ్యోతి)** చేయి నొప్పితో ఇల్లందు ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు వచ్చిన ఇరువురికి ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ కె చంద్రశేఖర్, డాక్టర్ వరుణ్ కుమార్ లు కలిసి మెరుగైన వైద్యం చేశారు. చేతి నొప్పితో వచ్చిన రోగులకు ఎక్స్రే తీసి పిఓపి కట్టు వేయడం జరిగిందని వైద్యులు తెలిపారు. దీంతో రోగులు సంతోషం వ్యక్తం చేశారు. త్వరలో మరిన్ని మెరుగైన సౌకర్యాలతో వైద్య సేవలు అందిస్తామని వైద్యులు పేర్కొన్నారు.